# మనస్తత్వ శాస్త్రవేత్తతో భేటీ

## 1

నమస్కారం! మీ అమూల్యమైన కాలాన్ని కొంత నా కోసం వెచ్చించటానికి అనుమతించారు. అరుణ చేతులుజోడించి నిలబడి అన్నది.

లోపలికి రండి. ఆసోఫాలో కూచోండి అన్నీ అమూల్యమైనవే, కాలమొక్కటేగాదు, తెలివిగల వాళ్లని కలుసుకోగలగటం గూడా అమూల్యమైనదే యేమీ తీసుకుంటారు?

"యేమీ వద్దు, థాంక్స్" అనిసోఫాలోకూచున్నది.

యేమి తెలుసుకోవాలని వున్నది? తానుకూచున్నాడు

మీరు హిస్టీరియా అని చెప్పేదాన్ని మేము వెర్రి అంటాము. మీరుకొత్తగా కనిబెట్టినట్టు నాకేమీ తోచలేదు, దానికే వైవాహిక జీవితానికీ యేమీ సంబంధంలేదు. వైవాహిక జీవితం సరిగావున్న వాళ్ళక్కూడా వెర్రివుంటుంది. వెర్రివెయ్యి విధాలని నవ్వేస్తారుగానీ సీరియస్‌గా తీసుకోరు. మీరూ భావించలేదేమో, అదేదో మానసిక వ్యాధి అని, అసంతృప్తి వల్ల అలా చేస్తారనీ అంటారు. కొన్ని కాపురాలు గమనిస్తే మీ అభిప్రాయం మారుతుందేమో తెలుసుకోవాలని వున్నది.

"గమనించినా అది మానసికమైన సుస్తీయే అంటాను. అలాచూస్తే చాలామందికి మానసిక వ్యాధివున్నట్లే లెక్కకి వస్తుంది చాదస్తాన్ని గూడా మీరు హిస్టీరియా అంటున్నట్లు నాకుతట్టింది. నలభైయేళ్లు దాటంగానే చాదస్తం యేర్పడుతుందని మేము నమ్ముతాము చత్వారం వస్తుంది చూడండీ అలాగే యిదీనూ.

కాదు, కాదు. నేను బాగా పరిశీలన చేసే పత్రాలు విడు దలచేశాను నాతో యేకీభవించిన వారున్నారా నాడే తన పుస్త కాల షెల్ఫ్ వంక చూస్తూ అన్నాడు

అది జబ్బే నంటరన్న మాట పిచ్చికీ హిస్టీరియాకీ తేడా వుంటుందా?

చాలావున్నది, అసంతృప్తి పల్ల కసిఏర్పడ్డావున్నాడిలాగా ప్రవర్తిస్తారు. దాన్ని నయం చేయచ్చు.

నయంకాదేమో, పరిగా తెలుసుకుందాము. హిస్టీరియా అని మీరెట్లాకనిపెడతారు? ముందది తెలుసుకుందాము రెండు మూడు ఉదాహరణ లివ్వండి దయచేసి.

అసభ్యంగా మాట్లాడినా, అతిగా వాగినా, ఏదైనా వినం గానే, లేదా చూడరానివిచూడగానే, మనిషిలో తేడావచ్చి భిన్నంగా ప్రవర్తిస్తే, దాన్ని నేను హిస్టీరియా అంటాను మావదినవుండేది. మేమప్పుడు కలిసివున్నాము. వంటచేయటం మాఅమ్మవంతు వడ్డనా అమేచేసేది. రెండవకోడలు అన్నం ముందు కూచున్నది మొదలుకొని, ఇదేమిటి, కాకరకాయ కూరా ఇదేమిటిచామ కూరా? అలా అంటూనే ప్రతీదీ వాసనచూసేది వాసన చూడనిదీ తినేదిగాదు. మాఅమ్మ చూసీ చూసీ అన్నది. అలాఅన్నీ వాసనచుడరాదు కోడలా? అదేం అలవాటూ? చూడ గానే ఏమికూరో తెలియుటం లేదూ? రోజూ అన్నిటి పేర్లూ చెప్పా లా? అదేంమర్యాద? దానికి వదిన జవాబు. చద్దినివేశారేమోనని వాసన చూస్తాను. పాసిపోయిన అన్నం వాసనవస్తుంది. మా అమ్మకి కోపంవచ్చింది. వదిన్నరకి వంటైంది, మగవాళ్లు తిని

వెళ్లారు, వదకొండున్నరికి నీకు పెట్టాను, ఇవాళవండినవే చద్ది వాసన వస్తాయా? గడుసుదనం ఉసిరికాయంత ఉన్నది నీకు అలాగే మాప్రొఫెసర్ లాజ్‌లో సీసామూత తీయుగానే ముక్కు వేపు జరుపుకునేవాడు. అది ప్రమాదం ఘాటైన ద్రావకాలుంటాయి, పొరపాటున వాసన తాకిందా బ్రెయిన్ కళ్లూ దెబ్బతింటాయి. నిగ్రహం సాధన చేయాలి

అలాగే మీపొరుగామె అయినదానికీ కానిదానికీ!

నడేలే నంకనాకనా? యెగతాళిగాదూ? అనేమూడు పూత పదాలూ వాడనిదీ సంభాషణసాగేదిగాదు

అలాగే మాడ్రాయింగ్ మేష్టరు, బొమ్మగీసి రంగులు పులిమి చూపితే, జీవకళ లేదురా! అనే వారు పోనుపోను ఆయనకు జీవకళ అనేనిక్‌నేమ్ వచ్చింది, ఇప్పుడు కొంతెమైనా అర్థమైందనుకుంటాను.

అయిందనుకోండి అతివెర్రి అంటాముమేము అస్వభావాన్ని జబ్బు అనము నయంచేయాలని గానీ మనిషిని మార్చలనిగానీచూడము వ్యర్థమని నా అభిప్రాయం వెంగలి అంటాము వెర్రివెంకటాయి అంటాము జబ్బుమనిషి అనము.

అలాటి స్వభావానికి వెనకాల, లేదా అడుగున యేమున్నదో తెలుసుకుంటే, అసంతృప్తి, లేదా న్యూనత, లేదాకోరికలు తీరకపోవటం, లేదా, తెరవెనక్కుపోతున్నామనే బాధతెలుస్తుంది. నేవివరించింది సరిగా అర్థంగాక స్త్రీ పురుష సంబంధంతో అన్నీ ముడిపెడుతున్నాడని తప్పుపట్టారు, అంటే సెక్స్ అసంతృప్తివల్ల అని వాదిస్తున్నానన్నారు. భగవద్గీతలో భోజ

నాన్ని పట్టి వారి అభిరుచి చూసి మనిషి యెనలైజ్ చేయ బడ్డాడు. అలాగే నేనూ చెప్పాను.

బాగానే చెప్పారు నేను మళ్లావచ్చి యింకా తెలుసు కోవాల్సిన ముఖ్యవిషయాలు న్నాయి రేపుమీరు మా యింటికి విందుకు రావాలి. మాఅన్నావదినా, వెడ్డింగ్ అనివర్సరీ అని, తెలుగులో చెపితే మెట్టినరోజని పండగ చేస్తున్నారు మీరు పరిశీలన చేయచ్చు మీరూ కనపడరు, కొంతమందిని చూసి అదిజబ్బైనా, దానిపేరేమిటి, అటువంటి స్వభావాన్నేమంటారు చెపుదుగాగాని నాకిచ్చిన సమయం ముగిసింది. నమస్తే, అని లేచింది భేటీ జరుపుకోటానికొచ్చిన అరుణ.

అప్పుడే! నేనుటైమ్ గమనించలేదు. లేదు అని తాను లేచి ఇస్‌విటేషన్ అందుకున్నాడు.

2

సరిగా, చెప్పినవేళ్ళకి అరుణవచ్చింది! డ్రైవరుదిగి తలుపు తీసిపట్టుకున్నాడు ఇద్దరూ వెనక సీటులో కూచుని తలుపు మూశారు డ్రైవర్ చక్రం పట్టాడు.

విందు మొదలుకాబోతున్నది అరుణ అన్నగారు సర్జన్, విదేశాలలో తర్ఫీదై వచ్చాడు. ఓపెన్‌హార్ట్ సర్జరీచేస్తాడు, వదిన గారేమొ యెనస్థీసియస్ట్ బాగా తర్ఫీదైంది.

భవంతి పెద్దదే, మంచిగాలీ వెలుతురూ వస్తాయి ముందు వేపపూలతోట వున్నది చంద్రకాంతలు గన్నేరువల్లీ, మందార, మెట్టతామెర బాగా పూశాయి.

కిచెన్ చూతురు గాని రండి మా అన్నకి మోడరన్‌లైఫ్ యిష్టం, గాస్‌స్టౌ, ఎలక్ట్రిక్ స్టౌలమీదే వంట పొడవుండదు. మెండి. మిషీన్‌మీదే కాఫీ, చపాతీలు పూరీలు దోసెలు అన్నీ రషీన్లే చెస్తాయి అరుణ వెళ్తుంటే శాస్త్రవేత్త ఆమె నను సరిం. చాడు.

చాలాబావున్నది వంటిల్లు పెన్దది బ్రైల్స్ వరిచారు వంటలుపూర్తిఔతున్నాయి. అన్నీవరసగాయెత్తైన అరుగుమీద పెడుతున్నారు. స్టౌమీదకెటిల్.

జగదాంబవచ్చింది, బల్లలు వాటి మీదతెల్లని కాగితం పరచటం అయిందని చెపుతున్నది. ఆమె నాల్గవకొడుకు యెగురుతూవచ్చాడు. కాళ్ళనేలమీదబాపుతూ యేదోకావాలంటాడు. పదోయేడు, తరవాత యిప్పిస్తాలే అంటుంటే వినకమారాం చేస్తున్నాడు. జగదాంబ కొడుకునెత్తిన మొట్టికాయలు వేసింది వాడు అమ్మో! అమ్మో!అని నెత్తిరాచుకుంటూ యేడుస్తూ అక్కడే కాసేపుండియేడుస్తూనే వెళ్ళిపోయాడు తలంటిపోయలేక అంట కత్తెర వేయించింది. జుట్టులేక దెబ్బలు బాగానేతాగిలయి.

అరుణ చూడలేక యెటోచూస్తూ వెళ్లబోతున్నది. జగాంబ నిశ్చింతగా నవ్వుతూ దగ్గరకొచ్చింది.

"తోమే వాళ్లొచ్చారు అరుణా! యెక్కడ తోమాలి అని అడుగుతున్నారు. నీళ్లూ సబ్బు తువాలూ కావాలిట

తడికళ్లు కనబడకుండా తలవంచుకుని జవాబిచ్చింది అరుణ అదుగో అటుపక్కగా వరండాలో అన్నీవుంచాము. నువ్వువెళ్ళి చూపించచ్చు.

జగదాంబ నవ్వుతూ తలముడేసుకుంటూ అన్నది,

ఆకాస్త కే కళ్లు తడి అయాయే అరుణా నీకూ? చెప్పేది వినిపించుకోక పోతేయేమి చేయను?

అందుకని కంటినరాలు దెబ్బతినేట్టు వేళ్ల కబుపులతో మొట్టుతావా? వాడు విలవిలా తన్నుకుంటూ నెత్తిరాచుకుంటూ వెళ్లాడు. కళ్లజబ్బురాదూ?

నీకు వెర్రివున్నది. సాకారం చెప్పినట్టుగాదు వాడిని పంపివేయటానికదే పద్ధతి. అంటూ పమిటదిద్దుకుంటూ వెళ్ళి పోయింది జగదాంబ.

కొద్దిదూరంలోనే ఫ్రెండ్ పలకరిస్తుంటే మాట్లాడుతున్నాడు శాస్త్రవేత్త. అరుణ అటుచూసి ఫ్రేంట్ వెళ్లిపోయాడు, శాస్త్ర వేత్త వేపు అరుణ వెళ్లింది. .

డైనింగ్‌హాల్ చూద్దురుగాని రండి అన్నది.

అలావున్నారేమి ముక్కుయెర్రబడింది కళ్లుతడి అయుయే? అనడిగాడు. మీరు చూడలేదూ? మీఫ్రెండ్ మీకు అడ్డంగాలేరే? మీకు మేమిద్దరం పిల్లాడూ కనబడుతూనే వున్నాము.

ఆ. ఆ. చూశా చూశా అదా బాధ??

దానినేమంటారు మీరు ఆమెతత్త్వం మీకర్థమైందా?

ఆ ఆ అది తాత్కాలికంగా వచ్చే హిస్టీరియా అంటే నిల బడి హానిచేయదు, రండి అలావెళ్దాం.

ఇద్దరూ నడవసాగారు.

"ఆమెమీకు బంధువా?

అపను అక్క అవుతుంది వరుసకు.

అలాగా, ఆమెకు డెలివరీస్ యెక్కువ, మళ్లాకోలుకునే పరిస్థితి తక్కువ, పోనుపోను బలహీనమైంది. ఆ స్త్రీ తరిగి పోయింది, భర్త సంపాదనా చాలదు. పిల్లలు పీక్కుతినకుండా దూరంగా వుండాలని అనుకుంటూ అలా కొట్టటం అలవాటు చేసుకున్నది, ఓసారి యెమీ చేసేవోపికలేక నల్లమందు మింగింది. స్పృతికోల్పోతుండిడగా వాళ్లమ్మ వచ్చింది, నా మిత్రుడు డాక్టర్ జనరల్ మెడిసిన్, డబ్బుకక్కుర్తి మనిషి కాదు. వీళ్లి ఇంటి దగ్గరే, వాడికి కబురంపారు. వాడువెళ్తూ నన్ను రమ్మంటే వెంటవెళ్లాను. రాత్రిపదిఅయింది. విరుగుడిచ్చీ నిద్రపోతీయకా, కాఫీ డికాక్షన్ షాలూ పంచదారా కలపకుండా తాగించీ తెల్లారేప్పటికి తెలివివచ్చేట్టు చేశాడు నామిత్రుడు,

వాళ్ళమ్మ కూతుర్ని అడిగింది.

ఇదేం పనే అమ్మన్నా? గంపెడుపిల్లర్ని గని నీదారి నువ్వు చూసుకుంటే వాళ్ళగతేంగానూ? అందరినీ నేను పెంచగలనా. పక్కింటి కోమటమ్మాయి వచ్చి చెప్పింది. పరుగెత్తు కొచ్చా. ఒంటిరాతిముక్క పుడకయిచ్చి నల్లమందిమ్మని తీసి కెళ్లిలది జగదాంబ. మింగినట్లున్నది. పలకటంలేదు. రండి, నయం మంచి డాక్టర్ పిలవండి.

మీ అక్క ఎప్పటిలాగే నవ్వింది. కాని ఆనవ్వు వెనక కసీ బాధా కనిపించాయి, యెవడు పుట్టమన్నాడు? చావటానికి ప్రయత్నించిన మనిషి నవ్వుతున్నదంటే మారీడ్‌లైఫ్ బాధా కరంగా తయారైందని నేనదేది, వాళ్ళమ్మ మందు మింగగలి

గావుగా నీ మొగుడిని యెదిరించలేవుటే ఇన్నికాన్పులైనా చాత గాలేదంటే నమ్మనా? అన్నది, కళ్ళు తుడుచుకున్నది,

మీఅక్క "యీా" యని మ్లానవ్వింది, పిలిస్తే రాను అని యెదుతిరిగింది. మీదపడిపోవటమే, నిద్రపోతున్నది. పక్కలో బిడ్డవున్నదీ అని గమనించడా మొగుడు మెద్దు కళ్లు లేవా? నవ్వుతూనే దూషణ అందుకున్నది, మేము వచ్చేశాం. అది మానసిక రుగ్మతే. ఆమెకు బాగా విశ్రాంతి. యిల్లు మేనేజ్ చేసుకునేంత డబ్బూ యివ్వాలి. అప్పు కొట్టదు.

డైనింగ్‌హాల్ యింకా బావున్నది,

అటుగా వెళ్ళి బెడ్‌రూమ్ చూద్దామా. గోడలకు రవివర్మ చిత్రాలూ, పికాసో, వాన్‌గోగ్, మైకేలేంజలో జాతీయ చిత్రాలూ వున్నాయి, అపురూవమైన శిల్పాలున్నాయి లోహవిగ్రహాలూ, పురాతనమైనవీ వున్నాయి. అన్నది.

రండి అలాంటివిప్పుడు మ్యూజియంలో కంటబడతాయి వారిద్దరూ రూమ్‌చేరేప్పటికి తలుపువోరగా వున్నది. లోపలనించి కేకలూ మాటలూ వినబడుతున్నాయి. అరుణ తలుపు నెట్టిలో పలికి దారితీసింది, వెనకాలే శాస్త్రవేత్త.

ఒకమ్మాయి మంచం మీదున్నది. చలీజ్వరమూతో బాధ పడుతున్నది. రెండేళ్ళ పిల్లవాడు మంచాని కానుకుని నిలబడి వున్నాడు. బిసమిల, సోడాసీసా తల్లికానించి తలూపురూ, తాగు తాగు అంటున్నాడు అప్పనిలబడి వున్నది. చేతులో ఇన్‌లాండ్ కవర్ విప్పివున్నది. తల్లింపున అన్న నవ్వుతూనిలబడి వున్నాడు.

బెడ్‌రూమ్ మధ్య లో తల్లి పుల్లిత్తులాగా యెగురుతూ అరుస్తూ దూషిస్తున్నది పమిటజారుతున్నా కొంగుజారుతున్నా దిద్దుకోదు,

నేనట్లాటి దాన్ని కాను డబ్బంటే నాకు తృణప్రాయం నీమొగుడి డబ్బే ముష్టి డబ్బు మూటగట్టి గిరగిరా తిప్పి నీ మామగారి మొహాన విసిరేస్తా ఎవరనుకుంటున్నాడే? వాడి తమ్ముడి పేరు సీతాకాంతం, వాడి పెళ్లాం చచ్చింది. కాలక్షేపం కావటంలేదుట నీకెట్లా రాత్రులు గడుస్తున్నాయో వద్మా! నా కెంతటికీ తెల్లవారదు వద్దీ! అని నోట్లకట్ట దిండుకిందనించి తీసి పట్టుకుని చేయినావేపు జాపాడు. ఆకట్టనేలాగి వాడి మొహాన విసిరేశా. నాకడిగడ్డిపరక కిందలెక్క. కేకలు వేసిల్లలుగుర్ని పిలిపించి, అప్పుడే నలుగురిచేతా నోట్లో గడ్డి పెట్టించా. యెంత పొలిసిక్యూటరైతే మాత్రం నీతినియమం అక్కర్లా. వీడిబాబుకి బుద్ధిచెప్పా అలా అరుస్తూ జ్వరంతోవున్న అమ్మాయి మీదికెళ్ళి పైదుప్పటి లాగేసింది. ఆ అమ్మాయి కళ్ళు విప్పితే జ్యోతులల్లే వున్నాయి,

శాస్త్రవేత్త పరీక్షకులలో ఒకడైనాడు. మరొకవారిని తీసుకుని వైద్యుడొచ్చాడు. రోగికివుష్ణందిగుతున్నదా లేదా చూస్తున్నాడు ఐస్‌ముక్కలున్న రబ్బరు సంచీతల కానించాడు. నోరు మూతబడ నామెను రెక్కబట్టి లాక్కెళ్తుంటే ఆమెపెనగులాడింది అయినా లాక్కెళ్తూ అన్నాడు,

బి.పి వచ్చింది మేడమ్ మందు వాడటం లేదా? నేను మందు యిచ్చి వాడమని చెప్పి వెళ్తినే. హై ఫీవర్‌తో బాధవడ్తున్నమ్మాయిని, ఇదంతా నీమూలకంగానే వచ్చింది. వాడిని నువే యింటికి తెచ్చావు అనచ్చా? అతవెక్కడో ముంబాయిలో స్టూడియోలోవుద్యోగం. ఇల్లుదొరకంగానే తీసికెళ్తాడు ముంబాయిలో అంతతేలిగ్గా యిళ్లు దొరకవు? అతనికి సంబంధించిన వారేదో వ్రాస్తే, నలుగురితో యెదోపిచ్చిగామాట్లాడితే అదివిని రగడచేయొచ్చా. మీరు పెద్దింటి అమ్మాయిగదూ, మీతండ్రిగా రెంతగొప్పవారూ కార్మాంతికులలో దిట్ట అలా అంటూ బలవంతగా మందు మింగించాడు. వద్దన్నట్టునటిస్తూ మింగిందా తల్లి.

3

విందు చాలా బాగున్నది, వినోదకార్యక్రమము ఆనందమిచ్చింది, పాప్‌మ్యూజిక్ వింటుంటే యెంతో వుత్సాహం వచ్చిందినాకు. నేను గూడాపాడుతూ ఆడదామని పించింది. అన్నాడు శాస్త్రవేత్త.

అరుణ రెండోసారివచ్చింది, ఇద్దరూ యెదురెదురుగా సోఫాల్లోవున్నారు,

చాలాసంతోషం మీకోసం పత్యేక వినోదం కలిగేచోటికి తీసికెళ్లాను యెట్లావున్నదీ, దాని మీద మీవ్యాఖ్యయేమిటి?

సైకాలజీ శాస్త్రజ్ఞుడు చక్కగానవ్వాడు.

మనం గదిలో కెళ్ళేప్పటికి, అప్పటికే సిన్‌బిగిన్ చేసి ఆడుతూపాడుతున్నదే, ఆకేసు తప్పకుండా మానసికవ్యాధేనం టాను, అక్కతల్లింపున నవ్వుతూ నిలబడివున్నామె వుత్తరంలో యేమున్నదో చదివి చెప్పింది. అదివిని ఆతల్లి అలామారి పోయింది. ఆమె ఆలా కోతిలాగా మారిపోయి తిట్టాలనే అది చూసి వినోదించాలనే వుత్తరం పైకి చదివింది, చదివినామే వ్యాధి[గస్తురాలే. తనంతా అందగత్తె చదువుకున్నదానికీ జాబ్ లోవున్నామెకీ, అంత గొప్పభర్త సిటీలో ఉద్యోగస్తుడు రాలేదే అనిజెలసీ. దాన్ని ఆవిధంగా బైటపెట్టింది మంచంమీదున్నామె ముంబాయిలో వుండబోతున్నది. తనకక్కడ జాబ్‌రాదు, అదీ బాధ. ఇంక ఆనాట్యమాడుతున్నామె, తనకు ధనాశవున్న దన్నా. తన శీల సంపదను శంకించినా, సహించలేదు, తనకు కామము మోహములేవని అందరు గుర్తించాలని అలా అరుస్తూ యెగురుతుంది వాస్తవానికి ఆరెండింటిచే పీడింపబడుతోందామె దాన్నిచాలా గోప్యంగా ఉంచుతున్నది. దాన్ని యెవరైనా బైటపెట్టగానే రభస చేస్తుంది ఆ ఉత్తరం బైటబెట్టబడిందా విష యమే అల్లుని వద్దమంచి డబ్బులాగాలనే, బ్లాక్‌మెయిల్ పని చేస్తుందేమోనని ట్రై చేస్తున్నది కూతుర్ని మనుమడినీ అడ్డం పెట్టుకుని డబ్బు గుంజుతున్నదని వ్రాయబడింది. నేనన్నది ఋజువైంది చూశారా?

చాలా వూహించగలిగారే, బాషంది, నేనూమీతో యేకీ భవిస్తాగానండీ! ఆవ్యాధికి మందులేదేమో ఈసూ అసూయ గల వారిని చాలమందిని చూస్తూనే వున్నాము.

నయం చేసుకోవాలి ఇలా రగడచేయుట బాగాలేదని తెలుసుకుని పట్టుదలగా థెరపీ తీసుకుంటే గొప్పమనుషులుగా మారుతారు_ మెడిసిన్‌బాగా అడ్వాన్స్ అయింది, కొత్తథెరపీ లొస్తున్నాయి అప్లైచేస్తున్నారు గూడానూ మానవత్వంపెం పొందిచుకోవాలి.

తెలుసుకోవాలని అడుగుతున్నాను, మీరంత కరెక్టగా మీ యెలా వూహించగలిగారు? అనడిగింది సుగుణ

సర్ ఆర్థర్‌కానన్‌డైల్ కథలు నాకు ఇంటరెస్టింగావుం టాయి ఆయన సైకాలజీమీదే నేరపరిశోధక సాహిత్యం వ్రాశాడు.

నేను ఆకథలు చదువుతాను సెలవు,

/o/o/